557) ఆందోళిక

ప॥ ఇందుగాక నెవ్వరు యెగ్గులెంచరు । నందు కొని ఆపెనేల సాదించేవు నీవు ॥

చ॥ వాడికగల చోటను వలచి వొకరొకరు । ఆడరాని మాటలైనా నాడుచుందురు ॥
వూడిగము సేసేవారు వూసి వాసులెంచరు । జోడై తమ మేనులు సోకింతురు ॥

చ॥ సరస మాడే వేళ సమ్మతించి తమలోన । సరుగ మందె మేళౌన జంకింతురు ।
వరుస విడెమిచ్చేవారు వింతసేయరు । అరిది దమచేతుల నంటింతురు ॥

చ॥ రతి గలసె యప్పుడు రాజసము విడువరు । తతి గూడ దమలోన దమకింతురు ।
యితడై శ్రీవేంకటేశ ఇంతి నీవూ గూడితిరి । చతురులైన వారు సతమే చింతింతురు ॥